# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు అక్క చెల్లెళ్ళు ఎంపిక



మక్తల్,ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): ఈనెల 21న సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో జరిగిన ఆలిండియా సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగుల) రాష్ట్రస్థాయి అథిలెటిక్స్ పోటీలలో మక్తల్ విశ్రాంత పీఈటి బి.గోపాలం వెంకటమ్మ ముగ్గురు కూతుర్లు అయిన, పెద్ద కూతురు బి.రూప పిఈటి, జడ్.పి.హెచ్.ఎస్ కర్ని పాల్గొని క్రీడా ప్రతిభని చాటి మహిళా విభాగం లో లాంగ్ జంపులో ప్రథమ స్థానము.

రెండవ కూతురు బి.దీప ఎస్జిటి టీచర్ మాగనూర్ 800 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం. మూడవ కూతురు బి.శిల్ప వెటర్నరీ అసిస్టెంట్, కొత్తకోట 200 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం పొంది ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు, వారి తండ్రి విశ్రాంత పి ఈటిబి. గోపాలం గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు.

ముగ్గురు కూతుళ్లు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొని ,అసమాన క్రీడా నైపుణ్యత ప్రదర్శించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ పోటీలకు ఎంపికైన తమ కూతుర్లు వచ్చే ఫిబ్రవరిలో చండీఘర్ లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. విద్యార్థి దశలో కూడా జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొన్నార ని ఆయన తెలిపారు. జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ పోటీలకు ఎంపికైన బి.రూప, బి.దీప, బి.శిల్ప లను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, రాష్ట్ర బిజెపి నాయకులు బి.కొండయ్య, జిల్లా క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పి.నరసింహ గౌడ్, బి.గోపాలం, తాన్ సింగ్, సత్య ఆంజనేయులు, క్రీడాకారులు అభినందించారు.

# భాస్వరం వినియోగించే పద్ధతులపై రైతులకు అవగాహన





కూసుమంచి, ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు అవగాహన కల్పించారు. భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పిఎస్బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా నారు కట్టలు ముంచే పద్ధతి ద్వారా, ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు. తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువు లో ఒక లీటర్ పిఎస్బి ద్రావణాన్ని కలిపి చల్లుకోవాలని సూచించారు. అనంతరం ట్రైకోడెర్మ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. మిరప పంట వేసే రైతులందరూ ట్రైకోడెర్మా విరిడీని తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఎకరానికి 90 కేజీల పశువుల ఎరువులో రెండు కేజీలు ట్రైకోడెర్మా విరిడి 5 కేజీల వేప పిండి కలిపి పది రోజులు మాగ పెట్టి ఆఖరి దుక్కిలో చల్లడం వలన మిరపలో వచ్చే వేరు కుళ్ళు వంటి తెగుళ్లను అరికట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, రైతులు పాల్గొన్నారు. అనంతరం రాజుపేట గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా టేకు మొక్కలను నాటారు. రెండు రోజుల్లో హరితహారం టార్గెట్ ను పూర్తి చేయాలని ఏఈఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఉపేందర్ రైతులు పాల్గొన్నారు.

# తుమ్మల ముఖ్య అనుచరుల సమావేశం






పాలేరు, ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): ఇటీవల బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ తొలి జాబితాలో తుమ్మలకు సీటు దక్కలేదు. దీంతో పాలేరు సీటును ఆశించి భంగపడిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అనుకూలంగా అయన అనుచరులు కూసుమంచి మండల కేంద్రంలో ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో గురువారం రహస్య సమావేశం అయ్యారు. ఇప్పటికే ఆయనకు మద్దతుగా మద్దతుదారులు ఖమ్మం రూరల్ మండలం, నేలకొండపల్లిలో కూడా సమావేశం నిర్వహించిన విషయం విదితమే. అయితే ఈ సమావేశంలో తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ కూడా పాల్గొనడం ఆసక్తి రేకెత్తించింది. ఈ సమావేశానికి కూసుమంచి మండలానికి చెందిన తుమ్మల అనుచరులతో పాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నట్లు సమాచారం. సీటు ప్రకటించినప్పటి నుండి తుమ్మల హైద్రాబాద్ లోనే ఉండడం, శుక్రవారం ఖమ్మం జిల్లాకు వస్తున్నారని నాయకులు, కార్యకర్తలు రేపు బారి ర్యాలీకి సిద్ధపడుతున్నారు.

దానిలో భాగంగానే సమావేశం అయ్యారా లేదా ఇంకా ఎదైన చర్చించారా అనే విషయం తెలియాల్సి ఉంది. తుమ్మల వచ్చిన తరువాత ఆయన తీసుకునే నిర్ణయం కోసం అనుచరులు ఎదురుచూస్తున్నారు. ఈ సమావేశంలో సాధు రమేష్ రెడ్డి, ఎంపిటిసి మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి కుమార్, బొల్లికొండ సుధాకర్ రెడ్డి, బారి వీరభద్రం, జుకూరి గోపాల్ రావు, గుండా దామోదర్ రెడ్డి, రామా సహాయం వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# టికెట్ లేకుండా ప్రయాణించడం నేరం

**– ఆర్టీసీ స్క్వాడ్ అధికారులు**



ఆలేరు, ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): ఆర్టీసీ బస్సులలో టికెట్ లేకుండా ప్రయాణించడం నేరమని టికెట్ చెకింగ్ స్క్వాడ్ అధికారులు అన్నారు. గురువారం ఆలేరు బస్సు స్టేషను కు వచ్చే బస్సులలోని ప్రయాణీకుల టికెట్లను వారు తనిఖీ చేసారు.కండక్టర్ వద్ద టిమ్స్ మిషన్ ను పరిశీలించి పలు సూచనలు చేసారు. టికెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని ప్రయాణికులకు కోరారు. బస్సు లో సీట్ల వరకు ప్రయాణీకులు ఉండేలా చూడాలని అవసరమైతే ప్రయాణీకులను ఆపి ఎక్కించుకోవాలని కండక్టర్, డ్రైవర్లకు సూచించారు. తనిఖీలో వరంగల్ రీజియన్ అధికారులు ఉన్నారు.

# చదువుకు ప్రతిభకు పేదరికం అడ్డు కాదు కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమే

**– కడు పేద బిడ్డకు ఎంబిబిఎస్ సీటు**

**– శభాష్ అనిపించుకుంటున్న మేఘన**




ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): పేదలకు ఎంబిబిఎస్ విద్య అందని ద్రాక్షే, కానీ కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించింది ఓ పేదింటి ఆణిముత్యం. అమ్మ నాన్నలు పెద్దగా చదువుకోలేదు. పెద్ద సదువు లు చదివించే స్తోమత అస్సలే లేదు, కానీ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అన్నట్లు గా ఎంబిబిఎస్ సీటు సాధించి అందరికి ఆదర్శంగా నిలిచింది. ఇబ్రహీంపట్నం మండలం, తుర్కగూడా అనుబంధ గ్రామం ఎర్రగుంట కు చెందిన కత్తుల దేవదాసు - అండాలు దంపతులకు నలుగురు ఆడపిల్లలు సంతానం.ఈ దంపతులు ఇద్దరు కూలీ నాలి చేసుకొని ప్రస్తుతం ఇబ్రహీంపట్నం లో నివాసం ఉంటున్నారు. పెద్ద కూతురు శ్వేతా తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ లో ఎంఎస్సి పూర్తి చేసింది. రెండవ కూతురు నికిత సీవీఆర్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతుంది. నాల్గవ కూతురు దీక్షిత్ సిటీ కాలేజీలో డిగ్రీ చదువుతుంది. మూడో కూతురు మేఘన నీట్ లో ర్యాంక్ సాధించింది. ప్రస్తుతం సిద్ధిపేట లోని ఆర్వీఎం మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. డాక్టర్ ను అయి పది మందికి సేవలు చేయాలనే తపన చిన్నప్పటి నుంచి మేఘన కి ఉంది.

# తుర్కపల్లి యువత అధ్వర్యంలో చంద్రయాన్-3 సంబరాలు




తుర్కపల్లి, ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం, చందమామపై కాలుమోపిన విక్రమ్ ల్యాండర్. శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులకు శుభాకాంక్షలు తెలుపుతూ తుర్కపల్లి పురవీధులలో ర్యాలీ నిర్వహించి చౌరస్తాపై టపాకాయలు కాల్చి ఆనందం వ్యక్తం చేసిన తుర్కపల్లి యువత ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి గణేష్ గౌడ్, కందుకూరి వేణు, పాముల రాజు, డొంకెన వంశీ, ఆకుల దుర్గా ప్రసాద్, షేక్ షాదుల, కళాశికం జెగేదీష్, శేఖర్, భాను, భరత్, సాయి, కిరణ్ మరియు పిఎంఎం హై స్కూల్, జెడ్పిహెచ్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగ్య తండా నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**– సుమారు 100మందికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీర్ల ఐలయ్య**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): తుర్కపల్లి మండలం, సంగ్యతండా నుండి కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు జరిగాయి. సుమారు100మందికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లోకి చేరినవారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి చేరుతున్నామని ప్రతి ఒక్కరం సైనికుల్లా పనిచేసి, బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యే గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోకి ముల్కపల్లి మాజీ ఎంపీటీసీ నునవత్ ఊమ్లా నాయక్, మాజీ సర్పంచ్ భూక్య మీట్యా నాయక్, నునవత్ శంకర్ నాయక్ సీనియర్ నాయకుడు, భీమ్లా నాయక్, జాలియా నాయక్, దేవుల, సోమ్లా, సీతారాం, వషూరాం,తుకారం, రాజ్య, బాష్యా, పుల్యా, చంద్య, రాజు, లోక్య, బిచ్చ, లక్ష్మణ్, గోవింద్, ఉపేందర్, భూక్య రాములు, సోమ్లా, వీరన్న తదితరులు సంగ్య తండా ఉమ్మడి ముల్కపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, తుర్కపల్లి పట్టణ అధ్యక్షులు సోమల్ల వెంకటేష్, ఎంపీటీసీ మోహన్ బాబు, ఎస్టీ సెల్ పట్టు నాయక్, ఎస్సీ సెల్ సొన్నయిల రఘు, బీసీ సెల్ రామగోని వెంకటేష్, ఉప సర్పంచ్ వెంకటేష్, ఓబీసీ జిల్లా కార్యదర్శి దొంకేన వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సీనియర్ నాయకులు సురేందర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆగబుషి, రాతిరాం నాయక్, బాలు నాయక్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలమల్లు, బొల్లారం జగదీష్, రాజు, అమర్, యూత్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్, వినాయక్, రమేష్, నరేందర్, నవీన్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి లో గాయపడ్డ గీత కార్మికుడికి ఉచిత వైద్యం

**– సుప్రజా హాస్పిటల్ యజమాన్యానికి.ఎం.డి.శిగా విజయ్ కుమార్ గౌడ్ కు సన్మానం**



ఆలేరు,ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం, కుర్రారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బూరుగు దశరథ గౌడ్ ఇటీవల వృత్తి చేస్తూ తాటి చెట్టు పై నుండి కింద పడి తీవ్ర గాయాలై పక్క టెముకలు విరగడంతో చికిత్స కోసం సుప్రజా హాస్పిటల్ కు తీసుకువచ్చారు. యాదగిరిగుట్ట లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర బహిరంగ సభలో సుప్రజ హాస్పిటల్ ఎండి సిగ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడైనా వృత్తి చేస్తూ వృత్తిలో గాయపడ్డ గీత కార్మికులకు తన సుప్రజా హాస్పిటల్ లో ఉచిత వైద్యం చేస్తానని ప్రకటించి ఇప్పటి వరకు 35 మందికి సుమారు 50 లక్షల రూపాయల విలువైన వైద్యాన్ని ఉచితంగా చేశారు. అలాగే కుర్రారం గ్రామానికి చెందిన బూరుగు దశరథ గౌడు కు ఉచిత వైద్యం అందించినందుకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున రాజపేట మండల కమిటీ తరపున కుటుంబ సభ్యులు తరపున హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ రోజు హాస్పటల్లో చికిత్స పొందుతున్న గీత కార్మికుడిని కేజీ కేఎస్ మండల కమిటీ తరఫున పరామర్శించి ఉచిత వైద్యం అందించిన సుప్రజా హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్ తండ్రి శిగ అంజయ్య గౌడ్ శాలువాతో సత్కరించడం హాస్పటల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమిలే మహేందర్ గౌడ్, మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బీమగాని గోపాల్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జెల్లా రమేష్ గౌడ్, జెల్లా కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పక్షపాతం లేకుండా సంక్షేమ పథకాలు అందరికి ఇవ్వాలి

**– కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్**




యాచారం, ఆగస్టు 24(తీన్మార్ న్యూస్):యాచారంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ అధ్యక్షతన జరిగిన పత్రిక సమావేశం లోముఖ్య అతిధిగా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ దళితబంధు, బీసీ బందు లాంటి పథకాలు పక్షపాతం లేకుండా గ్రామ సభలు పెట్టి గ్రామాలలో నిజమైన అర్హులైన వారిని గుర్తించి వారికి ఇస్తే బాగుంటది, కానీ దానికి పూర్తి భిన్నంగా ప్రభుత్వం అన్ని పథకాలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తుందని, మీలాగా కేంద్రం ప్రభుత్వం ఇవ్వాలి అనుకుంటే ఈ రోజు తెలంగాణ లో ఏ ఒక్క గ్రామం కూడా అభివృద్ధి చెందేది కాదు అని అన్నారు. ఈ రోజు గ్రామాలలో జరిగే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం ప్రభుత్వ నిధుల ద్వారానే అని అన్నారు. మీరు ఇలానే చేస్తే వచ్చే ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమం లో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయుకులు గొల్ల పల్లి జంగయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముంత జంగయ్య, నందివనపర్తి మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, లిక్కి వెంకట్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయుకులు పుప్పాల శాంతి కుమార్, ఉపాధ్యాక్షులు పత్తి రాజు, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, కార్యదర్శి గొరిగే హరికృష్ణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక లో కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజక వర్గంలోని మాగనూర్ మండల పరిధిలోని రైతు వేదిక లో గురువారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మొత్తం 27 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనీ గెలిపించాలని కోరారు. అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి అని తెలిపారు.

# గోశాల భవన నిర్మాణానికి భూమి పూజ



మక్తల్, ఆగస్టు 24(తీన్మార్ న్యూస్): నియోజక వర్గంలోని కృష్ణ మండలం గుడెబాల్లూర్ గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయ అవరణలో శ్రీవారి సేవకులు గోశాల కమిటి సభ్యుల అధ్వర్యంలో గోశాల భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

గ్రామ సర్పంచ్ మహాదేవమ్మ, జి ఆంజనేయులు, ఎంపిటిసి కోంకల్ వెంకటేష్, ఎంపిటిసి వాకిటి లక్ష్మి నారాయణ, ఉప సర్పంచ్ పి. రేణుకా, సిద్రమ్ రెడ్డి, మాలిపాటీల్ గౌడ, రైస్ మిల్ సిద్రామప్ప, ఆర్.వెంకటేష్, మజ్జిగ సురేష్, సోమ ప్రకాష్,

ఈడిగి విజయ్ గౌడ్, చందాపూర్ నాగప్ప, గిర్ని శంకరప్ప, గుండప్ప, ముస్క క్రిష్ణమూర్తి, నాగేశ్వర్ రావు, మెకానిక్ అంజి, మెకానిక్ చంద్రు పూజారి లక్ష్మణ్, బొల్ల తిమ్మప్ప, కెవన్ పిఎస్ బి.క్రిష్ణా, వట్వాట్ వెంకటేష్, కోంకల్ వెంకటేష్, పూజారి వాసుదేవ, చిన్నయ్య మరియు గోశాల సేవా కమిటీ సభ్యులు దండు చక్రవర్తి (చక్రి) సి.సునీల్ గౌడ్, (బన్ను) అవుసలి చిదానంద, ప్రజా ప్రతినిధులు, పెద్దలు ఇతరులు పాల్గొన్నారు.

